మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 24 ఫిబ్రవరి 2024 పేజీలు 8

# రేపు మీ-సేవ దరఖాస్తుదారులు హాజరుకావాలి

**నారాయణపేట, మేజర్‌న్యూస్ :** నారాయణపేట జిల్లాలో మీ-సేవ కొత్త ఫ్రాంచైజీల పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు రేపు (ఆదివారం) జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 10:30 గంటలకు నిర్వహించే పరీక్ష కు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఏదైనా ఫోటో ఐడి ప్రూఫ్ (పాన్‌కార్డ్/ఆధార్ కార్డ్)తో పాటు మీసేవా అక్నాలెడ్జ్‌మెంట్ స్లిప్ ను తమ వెంట తీసుకు రావాలని ఆయన సూచించారు. ఇదిలావుండగా ఈనెల 25న నిర్వహించే పరీక్ష కు జిల్లావ్యాప్తంగా 334 మంది హాజరయ్యే అవకాశం ఉందని, పరీక్ష నిర్వహణ కు కావాల్సిన అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. 25న జరిగే పరీక్ష ఉదయం పదిన్నర గంటల నుంచి మద్యాహ%శీ% ఒంటి గంట వరకు కొనసాగుతుందని అయన తెలిపారు. కాగా పరీక్ష కేంద్రానికి సెల్ ఫోన్, చేతి గడియారాలు ఇతర పరికరాలు అనుమతించ బడవని అభ్యర్థులు ఈ విషయం గమనించాలని ఆయన సూచించారు.

# ప్రజలు ప్రధానిగా మోదీనే కోరుకుంటున్నారు

## - బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** భారత ప్రధానిగా దేశ ప్రజలు తిరిగి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రానికి విచ్చేసిన బిజెపి విజయసంకల్ప యాత్రలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు అన్ని రాష్ట్రాల ప్రజలు నరేంద్ర మోదీ ప్రధానమంత్రి నాయకత్వం కావాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు. రాజాపూర్ మండల కేంద్రానికి చేరుకున్న విజయ సంకల్ప యాత్రకు రాజాపూర్ మండల బిజెపి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అంతకుముందు పలువురు విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు రాజపూర్ మండల కేంద్రంలో కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని డీకే అరుణకు వినతిపత్రం అందజేశారు. కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా డీకే అరుణ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల బిజెపి అధ్యక్షులు కావాలి రామకృష్ణ, అశోక్ గుప్తా, వనపర్తి నర్సింలు, మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, శేఖర్, బీజేవైఎం మండల అధ్యక్షులు ఆదిత్య, పల్లె శేఖర్, గంగాధర్, అరుణ్ రెడ్డి, ఏబీవీపీ నాయకులు బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- రానున్న రోజుల్లో బీఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయం
- బిజెపి, బిఆర్ఎస్ ఒకే గూటి పక్షులు
- రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తే దేశం సుభిక్షం
- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కెసిఆర్ కన్వెన్షన్ హాల్లో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు ఢిల్లీలో



రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, ఏఐసీసీ కార్య దర్శిలు చిన్నారెడ్డి, సంపత్ కుమార్, ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, మాజీ ఎంపీ మంద జగన్నాథం, గద్వాల జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య, నాగర్ కర్నూల్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, చారగొండ వెంకటేష్, హాజరయ్యారు, గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కు సంతాపం తెలియజేస్తూ రెండు

2లో

# మా ప్రభుత్వ హాయంలో భక్తులకు సౌకర్యాలు కల్పించాం

## - మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్యం కొండలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగాకుండా ఉండేదుకు తన హాయంలో పూర్తి స్థాయి వసతులు కల్పించినట్టు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మన్యంకొండ బ్రహ్మోత్సవాల నేపథ్యంలో శుక్రవారం మన్యంకొండలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బస చేసేందుకు రూ. 2 కోట్ల 50 లక్షల 18 ప్రత్యేక గదుల తో వసతి గృహం నిర్మాణం చేసినట్టు చెప్పారు. కనీస అవసరాలు తీర్చుకునేందుకు భక్తులకు తాగునీరు, కొండపైకి వెళ్లేందుకు రహదారి సరిగ్గా లేకుంటే నాలుగు లైన్‌ల రహదారితో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తొమ్మిది ఏండ్ల కాలంలో దశల వారీగా అభివృద్ధి చేసి భక్తులకి అవసరమైన మౌలిక వసతులను కల్పించినట్టు చెప్పారు. మన్యంకొండ లో పేదింటి ఆడపిల్లల పెండ్లిలా కోసం రూ. 50 లక్షలతో హాల్ నిర్మాణం పూర్తి చేసి ఉచిత పెళ్లిళ్లు చేసినట్టు తెలిపారు.రూ. 15 కోట్లతో బడ్జెట్ హొటల్ నిర్మాణ పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు. రూ. 2 కోట్లతో అత్యాధునిక వసతులతో కల్యాణ మండపం నిర్మాణం కొనసాగుతుందన్నారు. తెలంగాణాలో మొట్టమొదటి రోప్ వే కోసం తన హయాంలో శంకుస్థాపన చేసినట్టు చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వెంట గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ఎంపీపీ సుధాశ్రీ, మన్యంకొండ దేవస్థాన చైర్మన్ మధుసూదన్, సీనియర్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, నర్సింహా రెడ్డి, లక్ష్మా రెడ్డి, వెంకట్ స్వామి, ఆంజనేయులు, నవకాంత్, శ్రీనివాస్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.





సూర్య
www.suryaa.com

శనివారం
24 ఫిబ్రవరి 2024

## పెండింగ్ కేసులను పరిష్కరించాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి



**పాలమూరు మేజం న్యూస్:** కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులను గుర్తించి వెంటనే పరిష్కారం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ పాపిరెడ్డి అన్నారు. శుక్రవారం కోర్టు ప్రాంగణంలో మోటార్ యాక్సిడెంట్ కేసులకు సంబంధించిన ఇన్సూరెన్స్ కంపెనీలు స్టాండింగ్ కౌన్సిల్ పిటిషనర్ అడ్వకేట్స్‌తో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులను వెంటనే గుర్తించాలని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. మార్చి 9న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి బాధితులంతా పాల్గొనేలా చూడాలని, యాక్సిడెంట్ కేసులు పరిష్కారానికి గాను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సంబంధించిన ఆర్థోపెడిక్ డాక్టర్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. సమీక్ష సమావేశంలో ఇన్చార్జిల్లా కార్యదర్శి సంధ్యారాణి ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్లు, ఇన్సూరెన్స్ స్టాండింగ్ కౌన్సిల్ పిటిషనర్స్ కౌన్సిల్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో సిపిఆర్ పై అవగాహన




**పాలమూరు మేజర్ న్యూస్:** రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ లయన్ నటరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎన్టిఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఆ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆనందం అధ్యక్షతన సిపి ఆర్పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రథమ చికిత్స కార్యక్రమంలో జూనియర్ రెడ్ క్రాస్ యూత్ రెడ్ క్రాస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ జి.రమణ, జిల్లా కో ఆర్డనేటర్ లు అశ్విని చంద్రశేఖర్,బాబుల్ రెడ్డి, రాజేశ్వరి, రెడ్ క్రాస్ వాలింటర్లు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని వాహనాలకు వేలం వేసిన అదనపు యస్.పి నాగేంద్రుడు



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అదనపు యస్.పి నాగేంద్రుడు ఆధ్వర్యంలో గుర్తింపు లేని వాహనాలకు జరిగిన వేలంపాటలో మొత్తం పదహారు వాహనాలు అందులో పదిహేను ద్విచక్ర వాహనాలు, ఒక టాటా ఏసి వాహనాము మొత్తం పదహారు వాహనాలను హైదరాబాద్ కు చెందిన ఎండి బషీర్ అనే వ్యక్తి వేలంపాటలో ఒక లక్ష. పదివేల రూపాయలకు వేలంపాట ద్వారా దక్కించుకోవడం జరిగింది. ఇట్టి వాహనాలకు వేలం పాటలో వచ్చిన అమౌంట్ మొత్తాన్ని ప్రభుత్వ ట్రెజరీకి డిడి రూపంలో చెల్లించడం జరుగుతుందని అదనపు యస్.పి నాగేంద్రుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ చంద్రశేఖర్, యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, యం.టి.ఓ ,ఆర్.యస్.ఐ శివ శంకర్ తది తరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన నేత్ర వైద్య శిబిరం



**నాగర్‌కర్నూల్ మేజర్ న్యూస్ :** స్థానిక నాగర్‌కర్నూల్ జిల్లా రిటైర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయం సర్వేపల్లి రాధాకృష్ణ భవన్లో మెడివిజన్ హైదరాబాద్ వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ శిభిరం ను జిల్లా అధ్యక్షులు జే. రామచంద్రారెడ్డి ప్రారంభించి నేత్ర వైద్య శిబిరం ఏర్పాట్లు సహకరించిన మెడివిజన్ ఆసుపత్రి యజమాన్యానికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ విశ్రాంత ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, ఈ హెచ్ ఎస్ సౌకర్యం కలిగిన అన్ని రకాల ఉద్యోగస్తులకు ఉచితంగా ఈహెచ్ఎస్ సౌకర్యంతో నేత్ర వైద్య చికిత్సలు జరుపబడతాయని, శిబిరాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేసినారు. ఈ ఉచిత నేత్ర శిబిరంలో 48 మంది విశ్రాంత ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు, ఇతరుల కు నేత్ర పరీక్షలు చేసి తగిన ఉచిత సలహాలు అందజేయడం జరిగినది ఇందులో నుండి కేటరక్ట్ ఆపరేషన్ అవసరమైన 11మంది ని గుర్తించి హైదరాబాదులోని మెడివిజన్లో ఉచిత ఆపరేషన్ కొరకై తీసుకుని వెళ్లడం జరిగినది అని మెడివిజన్ వైద్య సిబ్బంది స్వరూప్ రెడ్డి, జగదీష్ తెలిపినారు. అవసరం అయిన వారికి ఆధునిక వైద్య పరికరాలతో పరీక్షలు నిర్వహించరు.

# లా, ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తాం

### - పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో లా,ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటు కోసం కృషి చేస్తానని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు. పియూ విద్యార్థి సంఘాల కార్యాచరణలో భాగంగా శుక్రవారం నిరాహార దీక్షకు ఆయన సంఘుభావంగా మాట్లాడుతూ యూనివర్సిటీ ఏర్పాటు కోసం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా సహకారం ఉందని అదే విధంగా నేడు విద్యార్థులు కోరుతున్న లా,ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు న్యాయం అయిన డిమాండ్ అని ఈ డిమాండుకు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి యూనివర్సిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన అన్నారు. అందులో భాగంగా తన ప్రతినిధిగా నన్ను పంపాడని లా, ఇంజనీరింగ్‌తో పాటు జర్నలిజం, చరిత్ర, ఫిలాసఫీ, ఉర్దూ, హిందీ, వంటి కోర్సుల. కోసం జిల్లా మంత్రి, ఇంఛార్జి మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి వచ్చే విద్య సంవత్సరం నుండి లా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు అయ్యే విధంగా చూస్తానని ఆయన అన్నారు. అదేవిధంగా అధ్యాపకులు డాక్టర్ నాగం కుమారస్వామి డాక్టర్, భూమయ్య, డాక్టర్ రవికుమార్, డా.విజయ్ భాస్కర్, గాలెన్న, రంగప్ప విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు పూర్తి మద్దతుగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘీభావంగా డీసీసీ,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సంధ్య కార్తిక మాదిగ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అవెజ్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్ మాదిగ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ ,విష్ణు మాదిగ, శంకర్ మద్దతు తెలిపారు, ఈ దీక్షలో పీయు జేసీసీ, ఎస్ఎస్‌యు, బిఆర్ఎస్‌వి, పిడిఎస్‌యూ, ఎస్ఎస్‌యు, సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యాచరణలో భాగంగా రేపు జరగవలసిన యూనివర్సిటీ బంద్ ను స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామన్నారు.

# కనికె శ్రావణ్ కుమార్‌కు ఘన సన్మానం





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రెండోవ తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండ వెంకటే శ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యునిగా మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన కనికె శ్రావణ్ కుమార్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా శుక్రవారం రవీంద్రనగర్‌లోని పోచమ్మ గుడి ప్రాంగణంలో ఆయనను స్థానికి ఘనంగా సత్కరించారు. మన్యంకొండ బ్రహ్మోత్సవాలను ఘనంగా జరిగేలా సహకరిస్తామని తెలిపారు. పలువురు ఆయనను శాలువలు, పులమాలలతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కౌన్సిలర్లు బుట్ట వేదవ్రత్, శాంతయ్య యాదవ్, పోచమ్మ దేవాలయం ఆహ్వాన కమిటి సభ్యులు కొత్త సత్యం, బాలస్వామి, బుట్ట ఆనంద్ కుమార్, కస్స బాలస్వామి, కస్స బాల్‌రాజ్, సట్టగాళ్ళ ఆనంద్ బాబు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి - నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ప్రభారీ ఎడ్ల అశోక్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నేడు జిల్లా కేంద్రానికి రానున్న బిజెపి విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రభారీ ఎడ్ల అశోక్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ ముఖ్య నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈనెల 20న కృష్ణా గ్రామంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారని తెలిపారు. (మహబూబ్నగర్, నాగర్‌కర్నూల్, నల్లగొండ క్లస్టర్) విజయసంకల్ప యాత్ర ఐదో రోజు దేవరకద్ర అసెంబ్లీ మీదుగా తిరుమల పల్లి గ్రామం ఖిల్లా ఘనపూర్ మండలంలో వనపర్తి నియోజకవర్గంలోకి ప్రవేశించనున్నదని ఖిల్లా ఘనపూర్, పెద్దమందడి, వనపర్తి రూరల్ మండలాల మీదుగా వనపర్తి పట్టణానికి చేరుకొని అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి రోడ్ షో అనంతరం రాజీవ్ చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ యాత్రకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్, శాసన మండలి సభ్యులు ఏవిఎన్. రెడ్డి, కృష్ణమ్మ క్లస్టర్ యాత్ర ఇంచార్జ్ బంగారు శృతి హాజరు కానున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని బూత్ కమిటీ, మండల , జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పార్టీ అభిమానులు, సానుభూతిపరులు అన్నివర్గాల ప్రజలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున హాజరై విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి, వనపర్తి అసెంబ్లీ యాత్ర ఇంచార్జ్ బి.శ్రీశైలం, సహ ఇంచార్జీ చిత్తారి ప్రభాకర్, మహిళా మోర్చా కార్యదర్శి జ్యోతి రమణ, పార్లమెంట్ కో కన్వీనర్ ప్రవీణ్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, సుమిత్రమ్మ, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ,కదిరి మధు, రాయన్న సాగర్, విక్రమ్, ఎద్దుల రవి ,విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మండల అధికారులను మర్యాద పూర్వకంగా కలసిన సంకాపురం రాముడు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులంబ గద్వాల్ జిల్లాలోని అయిజ మండలంలోని వివిధ అధికారులను మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకపురం రాముడు మర్యాద పూర్వకంగా కలిసి మండల తహసీల్దార్ జ్యోతి,సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్, ఎంపిడిఓ వెంకటయ్యలను శాలువతో సన్మానించి పూలబుకే అందజేశారు.అనంతరం సంకాపురం రాముడు మాట్లాడుతూ మండలంలోని అధికారులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు ప్రజలు సహకరించాలని కోరారు.రాముడు వెంట రాముడన్న సైన్యం సబ్యులు , బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)



నిమిషాలు మౌనం పాటించారు, ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారంటీలు అమలయ్యాయని, మరో రెండు గ్యారెంటీలు ఈనెల 27న అమలవుతాయని పేర్కొన్నారు, ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, కార్యకర్తలు సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లి గత ప్రభుత్వ ఆగడాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు, బిజెపి, బిఆర్ఎస్ ఒకే గూటిపక్షులని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని జోష్య చెప్పారు, పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలని సూచించారు, రాహుల్ గాంధీని ప్రధాని చేస్తేనే దేశం సుభిక్షమవుతుందన్నారు, అదేవిధంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమన్నారు, ప్రజా పాలన ప్రభుత్వంలో పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామన్నారు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో నాయకులు బృంగి ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, కాయితి ఆశాదీప్ రెడ్డి, మల్లెపల్లి జగన్, రాము, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, మోతిలాల్ నాయక్, యాట నరసింహ, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## పేద విద్యార్థులకు చేయూత

### - క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో చేయూతను అందిస్తామని క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్ తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, వంగూరు మండలం తుమ్మలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్లను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా తాండ్ర పాఠశాలలో రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానికి అనుగుణంగా చదువుతూ ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు, చదువులో ఆసక్తి ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు అండగా ఉంటామన్నారు, పదవ తరగతి పరీక్షల్లో పది పాయింట్లు సాధించిన విద్యార్థులకు బహుమతులు నగదు పురస్కారం అందిస్తామని కల్మిచర్ల రమేష్ చెప్పారు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జహంగీర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవలు అందిస్తున్న వారి సహకారంతో విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా బాధ్యుడు చిగుళ్ళపల్లి శ్రీధర్, క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్, కోశాధికారి రాజేందర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని రైతు సంఘం రాష్ట్ర నాయకులు కిషోర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మార్చాల, యాంగంపల్లి గ్రామాల్లోని రైతులతో కలిసి నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, హర్యానా ప్రభుత్వాలు యువ రైతు శుభకరన్ సింగ్ ను పంజాబ్ బార్డర్ లో క్రూరంగా హత్య చేయడం దారుణమన్నారు. భట్టిండా జిల్లా, బల్లో గ్రామానికి చెందిన 23 సంవత్సరాల వయస్సు గల యువ రైతు శుభకరన్ సింగ్ మృతి పట్ల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు, పంజాబ్‌లోని ఖన్నోరీ సరిహద్దులో కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసన తెలిపితే పోలీసులు కాల్చి చంపడం ఏమిటని ప్రశ్నించారు, అనంతరం యువ రైతు శుభకరన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ వెంకట్ రెడ్డి, బి, మహేష్, ఎస్, మనోహర్ రెడ్డి, ఎస్, పాండురంగారెడ్డి, బి, వెంకటేష్, సిహెచ్ అంజయ్య, నరేష్, డి, వెంకట్ రెడ్డి, ఖాజా పాషా, శ్రీశైలం, ఎం, శ్రీనివాస్, సాయి, శేఖర్ రెడ్డి, జగన్, తిరుపతయ్య, స్వామి, రామిరెడ్డి, పి. జంగారెడ్డి, శ్రీకాంత్, గెల్వయ్య, తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**వెల్దండ :** మండల కేంద్రంలోని పలు కాలనీలలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఎన్ఆర్‌జిఎస్ నిధుల ద్వారా మంజూరైన సిసి రోడ్లను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు. కృష్ణ ముదిరాజ్. మట్ట నాగేశ్వర్. గౌడ్. ఎర్ర శీనులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి. గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రమేష్. ముదిరాజ్ మండల అధ్యక్షులు మల్లయ్య, నాయకులు, బడుక రామకృష్ణ, మారేపల్లి శ్రీను, శేఖర్, యాదయ్య, శ్రీశైలం, కృష్ణయ్య, రామకృష్ణ, ప్రశాంత్, శ్రీకాంత్, విజయ్, అరుణ్, కొండయ్య, మాసుల, శ్రీను, రామకృష్ణ, చంద్రశేఖర్, ఖాదర్, జావీద్, సాదిక్, అంజనేయులు, అరుణ్, సాంబయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి - జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ చీఫ్‌సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, కళాశాల ప్రిన్సిపల్స్‌తో సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి భరోసా కల్పించాలని అన్నారు. ఈ నెల 28 నుండి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు మొదటి సంవత్సరం 6,837 విద్యార్థులు, రెండవ సంవత్సరం విద్యార్థులు,7,034,మొత్తం (13,871) మంది విద్యార్థులు హాజరు కానుండగా, 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, తెలిపారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాస్ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్, సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, చీఫ్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను సన్మానించిన యస్.పి యోగేష్ గౌతం



**మక్తల్,మేజర్ న్యూస్:** గత జనవరి 12 నుండి 14 వరకు విజయవాడలో జరిగిన జాతీయస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ మహిళ క్రీడలలో ఆర్. స్వప్న గుర్లపల్లి తెలంగాణ రాష్ట్రం తరఫున జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి ప్రపంచ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఇండియా జట్టులో స్థానం సంపాదించిన ఆర్. స్వప్నను జిల్లా యస్.పి యోగేష్ గౌతం ఈనెల 23న తన చాంబర్లో ఘనంగా సన్మానించి అభినందించినట్లు తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం విలేకరుల సమావేశంలో తెలిపారు. గత నెలలో విజయవాడలో జరిగిన జాతీయస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ క్రీడలలో బంగారు పతకాలు సాధించిన జి .జస్వంత్ గౌడ్,నేరాడగం ఆర్. మోహన్ గురులపల్లి, శివాని ఉట్కూర్, అలాగే జాతీయస్థాయి క్రీడలకు ఎంపికై వచ్చే నెలలో ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ లో జరుగు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనబోతున్న మధుప్రియ మక్తల్ మల్లేశ్వరి మక్తల్ అలాగే గత నెల విజయవాడలో జరిగిన జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొన్న తిలక్ సింగ్,ఏ. రంజిత్ కుమార్ లను కూడా జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ శాలువాలతో సన్మానించి అభినందించారని బి.గోపాలం తెలిపారు. బి గోపాలం మాట్లాడుతూ నా 34 ఏళ్ల సర్వీసులో ఒక ఐపీఎస్ ఆఫీసర్ మంచి సమయం ఇచ్చి, క్రీడాకారులను సన్మానించిన గొప్ప వ్యక్తి జిల్లా యస్.పి యోగేష్ గౌతం అని ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు బి.గోపాలం తెలిపారు.

## ఓటు హక్కు వినియోగంలో యువత ముందుండాలి

### - డిఆర్డిఏ పిడి,జిల్లా స్వీప్ నోడల్ అధికారి చిన్న ఓబులేష్




**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** పద్దెనిమిది యేళ్ళు నిండిన యువతీ, యువకులు నూతన ఓటరుగా నమోదు చేసుకొని, ఓటు హక్కు వినియోగంపై ఆసక్తి పెంచుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి, పార్లమెంట్ ఎన్నికల స్వీప్ జిల్లా నోడల్ అధికారి పి. చిన్న ఓబులేసు అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం అనే అంశంపై పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా స్వీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిఆర్డిఏ పిడి స్వీఫ్ నోడల్ అధికారి చిన్న ఓబులేష్ మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య దేశం, ప్రజలే ప్రభుత్వాలను ఏర్పాటు చేసే విధానం లో ఓటు హక్కు విలువైనదని అన్నారు. ఓటుతో దేశాన్ని భవిష్యత్తును మార్చుకోవాలని చెప్పారు. ఓటు హక్కు ప్రజలందరికీ సమానంగా ఉంటుందన్నారు. నూతనంగా 18 ఏళ్ల వయస్సు నిండిన యువతీ యువకులు తప్పని సరిగా ఓటు నమోదు చేసుకోవాలని భవిష్యత్తును మార్చుకోవాలని అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 01 ఏప్రిల్ 2024 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు నూతన ఓటరుగా ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఆన్లైన్ ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కలిగిస్తూ తోటి వారిని ప్రోత్సహించాలని కోరారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం బూత్ లెవల్ అధికారులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నూతనంగా ఓటరు నమోదు పై విద్యార్థులు విస్తృత అవగాహన కలిగి ఉండాలన్నారు. యువత తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా ఓటును వినియోగించుకుని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటును వినియోగించుకునేలా యువకులు పాటుపడాలన్నారు. ఓటు చైతన్యానికి నిర్వహించే స్వీప్ కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి ఓటర్ ప్రతిజ్ఞను చేయించి, ఓటు విశిష్టత నూతన ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా, డిఆర్డిఏ అడిషనల్ పిడి లక్ష్మీనారాయణ, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, లెక్చరర్ మల్లికార్జున్, ఏపిడి శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు, డిఆర్డిఏ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు పాఠశాల



**ధన్వాడ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని భారతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల నందుమదర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల మాతృమూర్తులకు ఆటపాటలతో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్న భోజన వసతి కూడా ఏర్పాటుచేసి విద్యార్థి ఎదుగుదలలో ప్రథమ గురువు తల్లి అని నవ మాసాలు మోసి పిల్లలను పెంచి సమాజానికి పరిచయం చేస్తుంది వేదాలలో కూడా ప్రథమ స్థానము మాతృమూర్తికి ఇచ్చారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోర్లా విజయలక్ష్మి తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షీ టీం ఇన్చార్జి శ్రీదేవి, కానిస్టేబుల్ బాలరాజ్ పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, విలాస్ లక్ష్మణ్ మంజుల జ్యోతి రాఘవేందర్ పావని రమ్య చిరుత మణికంత, ఈశ్వరి పూజ హేమంత్ సురేందర్ సువర్ణ వర్షికమరియువిద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE V ADDL DISTRICT JUDGE, R.R. DISTRICT :: AT : L.B.NAGAR**
O.P. NO. 373 OF 2018
Between:
K.Bapanaiah ..Petitioner
AND
Aditya Building Mateials and others
...Respondents
To,
K.Bharathiraju, S/o. K. Venkateshwarlu, Aged about Major,Occ: Driver, R/o.H.No.1-52, Pedamaddunoor, Nagarkurnool, Mahaboobnagar District.
( Respondent-No. 3 )
Whereas, K.Bapanaiah, have instituted the above claim against you for compensation. You are hereby summoned to appear before this Hon'ble Court by person or through an Advocate on Dated: 04-03-2024 at 10.30 A.m. to answer the same, failing which the case will be disposed off ex parte.
( BY THE ORDER OF THE HON'BLE COURT )
M.GOVERDHAN RAO,
P. SANGAMESHWAR,
Advocates
106, B-Block, Prajay Alkapuri Apartment, Green Hills Colony,R.RDist.

## కల్వకుర్తిలో మైనార్టీలను విస్మరించారని నిరసన



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పట్టణంలోని కేసీఆర్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు వివిధ నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్యేలు, మాజీ ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు, ఈ వేదిక మీదికి పట్టణానికి చెందిన కౌన్సిలర్లు, ముస్లిం మైనార్టీలకు సంబంధించిన నాయకులను పిలవకపోవడంతో మైనార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు, కొంతమంది కౌన్సిలర్లు సమావేశం మందిరం నుండి వెళ్లిపోయారు, పార్టీ కోసం పని చేయని వారిని వేదిక మీదకి పిలిచి, కౌన్సిలర్లు, ముస్లిం మైనార్టీలను విస్మరించడం సరైంది కాదని మండిపడ్డారు, మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారే తప్ప సరైన గౌరవం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వాలు ఎన్ని మారినా మైనార్టీలను చిన్నచూపు చూస్తున్నారన్నారు, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు బృంగి ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి లు మైనార్టీల నిరసన వద్దకు చేరుకొని, మరో సారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని నచ్చ చెప్పడంతో నిరసనను విరమించారు.

## ఎస్సై అభిషేక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బేడబుడగ జంగం మండల నాయకులు




**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండల బేడబుడగ జంగం నాయకులు నవాబ్ పేట ఎస్సై అభిషేక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మండల ప్రజల కోసం పని చేస్తానని, ఫ్రెండ్లీ పోలీసు విధానం పూర్తిగా అమలు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బేడబుడగ జంగం నాయకులు సారంగి ఉన్నారు.

## నూతన తహశీల్దార్‌గా నాన్య నాయక్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబ్‌పేట మండల తహశీల్దార్‌గా నాన్య నాయక్ భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు నేరుగా సంప్రదించవచ్చు అని సూచించారు. అదికిరులకు ప్రజలు సహకరించాలని కోరారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**లింగాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యంఈఒగా సాయికుమార్, హెచ్‌యంగా వరుణ్ తేజ వ్యవహరించగా 34 మంది విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా పాల్గొన్నారు. తరగతిగదులు యందు ఛాత్రోపాధ్యాయులు బోధనోపకరణముల సహకారంతో పాఠ్యాంశాలను బోధించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బాలబాలికల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పర్వతాలు, సుశీలమ్మ, జ్యోతి, మంజులత, రాగిణి, తాలియ జహన్, సురాపూర్ హెచ్‌యం ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి జీవిత లక్ష్యం చదువే : ఎంపీపీ విజయ్ కుమార్





**ధరూర్ మేజర్ న్యూస్:** గట్టు మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో వార్షికోత్సవం మరియు 10వ తరగతి విద్యార్థుల ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ వీడుకోలు సమావేశంను ఉద్దేశించి ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితం అవుతుంది అన్నారు. పాఠశాలయే విద్యార్థులకు మొదటి సమాజం అన్నారు. ఈ యొక్క కేజీబీవీ నుంచి విడిపోతున్న 10 తరగతి. ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు మంచిగా చదివి ఈ పాఠశాలకు మీ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు విద్య యొక్క ఆవశ్యకతను మరియు సామాజిక రుగ్మతలై న బాల్య వివాహాలు బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించం గురించి ఇంటి నుంచే పారిశుద్ధ్యాన్ని అలవాటు చేసుకోవాలని మద్యాన్ని సేవించడం వల్ల జరిగే అనర్థాలను ఇంటికి వెళ్ళినప్పుడు మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో ప్రతిభా కనబరిచిన ఉత్తమ ఉపాధ్యాయులను, విద్యార్థులను సన్మానించడం జరిగింది సాంస్కృతి కార్యక్రమాలు జరిగాయి. ఈకార్యక్రమంలో పాఠశాల స్పెషలాఫీసర్ గుంటి గోపీలత రాయపురం ఎంపీటీసీ రంగస్వామి అంగడి బసవరాజు మేస్త్రీ తిమ్మప్ప మాజీ సర్పంచ్ ధనలక్ష్మీ రమేశ్ రజుసాగర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వనపర్తి జిల్లా వైద్యాధికారి జయచంద్ర మోహన్ ఆకస్మిక తనిఖీ చేశారు సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రిలో జరిగిన ప్రసవాల సంఖ్య గురించి ఆరా తీశారు ఎంతమంది గర్భిణీలు ప్రసవాలకు ఉన్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ప్రతి గర్భిణీకి తరచుగా ఫోన్ కాల్ చేస్తూ వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకోవాలని పోషకాహార అలవాట్లు తెలియపరుస్తూ సాధారణ ప్రసవాల గురించి ప్రోత్సహించాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించవలసిన బాధ్యత ఉందని రోగుల దగ్గర ఆరోగ్య కేంద్రం అందిస్తున్న సేవల గురించి వివరాలు తెలుసుకొని డాక్టర్లకు ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు వైద్యాధికారి ఇచ్చారు అనంతరం అక్కడి నుంచి బుద్ధారం గండి గురుకుల బాలికల పాఠశాల సందర్శించి ఇంటర్ ,10 తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షల పట్ల చెందవలసిన అవసరం లేదని మెడిటేషన్ యోగ సాధన ద్వారా ఎలాంటి పరీక్షలు అయినా ఆందోళన పడకుండా పరీక్షలు రాయవచ్చు అని ప్రతి విద్యార్థి యోగ సాధన చేయాలని విద్యార్థులకు సూచించారు వైద్యాధికారి వెంట డాక్టర్ క్లవెన్, సిహెచ్‌ఓ సిద్ధ గౌడ్, సూపర్వైజర్ సుచరిత ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## శాసనాల రాతిబండలను భద్రపరుస్తున్న పురావస్తు శాఖ సిబ్బంది





**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి దక్షిణ కాశీలోని బాల బ్రహ్మేశ్వర స్వామి తొమ్మిది నవబ్రహ్మ ఆలయాలు ఈ పుణ్యక్షేత్రంలో ఎంతో ప్రాచిణ్య కలదు కేంద్ర ఆర్కలాజికల్ శాఖ వారు ఈ పుణ్యక్షేత్రంలో అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నారు. గత నాలుగు రోజుల నుండి నవబ్రహ్మలయాలలో ప్రధాన ఆలయమైన బాల బ్రహ్మేశ్వర స్వామి గర్భగుడిలో రాతిబండలను పరచడానికి పనులను చేపట్టారు. గత 1600 సంవత్సరాల క్రితం అప్పటి రాజులు ఋషులు రాతిబండలపై అనేక శాసనాలను రాశారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న పనులను దృష్టిలో పెట్టుకొని బండలను పరిచేటప్పుడు రాతిపై చెక్కిన శాసనాలను కేంద్ర ఆర్కలాజికల్ సిబ్బంది అట్టి రాతిబండలను నవబ్రహ్మ ఆలయాలలో భద్రపరుస్తున్నారు. పూర్వం ఈ రాతిబండలపై చెక్కిన శాసనాలను చూస్తే అట్టి శాసనాలు వేరే భాషలో ఉండడంతో ఆలయానికి వచ్చిన భక్తులు ఆ శాసనాలను చదివి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అప్పటి భాషలో రాతిబండలపై చెక్కిన శాసనాలు ఎంతో అద్భుతంగా కనువిందుగా అగిపిస్తున్నాయ ని వాటిని కేంద్ర ఆర్కలాజికల్ సిబ్బంది భద్రపరచడం సంతోషకరమని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వర్లు సురేష్ సంపత్ తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని : గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల నిరసన



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఆల్‌ఇండియా రీజినల్ రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఏపీజీవీబీ (ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు) ఉద్యోగులు శుక్రవారం నిరసన తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎనుగొండ ఏపీజీవీబీ ప్రాంతీయ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మె కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు జయరాం, రాజేందర్ కుమార్ మాట్లాడారు. తమన్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత మూడు నెలలుగా పోరాడుతున్న కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పలుమార్లు విజ్ఞప్తులు, ఆందోళనలు చేసినప్పటికీ పాలకులు పెడచెవిన పెట్టడం సరైనది కాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను గ్రామీణ స్థాయిలో అమలు చేయడంలో గ్రామీణ వికాస్ బ్యాంకు ముందుందన్నారు. అన్ని ఆర్ఆర్బీలను విలీన చేయడం ద్వారా జాతీయ గ్రామీణ బ్యాంకు ఏర్పాటు చేయాలని పార్లమెంటరీ ఆర్థిక వ్యవహారాల కమిటీచేసిన సిఫార్సులను పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఏండ్ల తరబడి గ్రామీణ వికాస్ బ్యాంకుల్లో సిబ్బంది కొరత వల్ల ఆశించిన వృద్ధి సాధించడం లేదన్నారు. ఖాళీగా ఉన్న 30 వేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని,పార్ట్ టైం క్యాజువల్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, తక్షణమే సర్వీసు రూల్స్ నిబంధనలను సవరించాలని, ఆర్ ఆర్ బి పి ఆర్ 2018 వదిలిపెట్టినపెన్షన్ పాలసీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, సర్వీస్ నిబంధనల ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని పెద్ద ఎత్తున నినదించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ సంఘాల నాయకులు వి నాగరాజు, పీ.మల్లయ్య, ఏ.నగేష్ ఉభయ సంఘాల ప్రాంతీయ కార్యదర్శులు కే.వీరేష్, విజయ్ కుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రీజినల్ మేనేజర్ ఏ .రవి కిషోర్ రెడ్డికి అందజేశారు.

## మెలుకువలు పాటిస్తే అధిక దిగుబడులు

### - వ్యవసాయ అధికారి మంజుల



**వెల్దండ:** వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు సూచనలు పాటిస్తే సాగులో అధిక దిగుబడులు సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి మంజుల అన్నారు శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లోని వరి పంటలను ఆమె పరిశీలించారు. వరి పంటలు కాండం తులసి పురుగు మరియు ఆకు రెండు తెగులు ఉధృతి అధికంగా ఉండడం గమనించడం జరిగిందన్నారు ఈ తెగులు నివారణకు వరి పంటలో ఆకు ఎండు తెగులు. కాపా రాక్సీ క్లోరైడ్ 600 గ్రాములు. ఆగ్రో మైసిన్. ప్లాంటు మైసిన్ 60 గ్రాములు కలిపి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని అని అదే విధంగా. వరి పంటలో కాండం తులసి పురుగు నివారణకు క్లోరాంధానీలిప్రోల్ ఫెర్తెర. గుళికలు ఎకరానికి నాలుగు కిలోలు చల్లాలని రైతులకు ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ దాఖ్యానాయక్. రైతులు లోకియా నాయక్ గోపాల్ రాము పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం

### - నిస్వార్ధ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు పి.అరవింద్



**వనపర్తి విద్యావిభాగం, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్యవ్యవస్థలో ఓటు చాలా కీలకమైన ఘట్టమని నిస్వార్ధ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు అరవింద్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ (బాలుర) కళాశాలలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోబాలకులోనూ కాకుండా ఓటుహక్కు వినియోగించు కోవాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కళాశాల అధ్యాపకులు ధామ్ సింగ్, రాజేందర్ గౌడ్, నిస్వార్ధఆర్గనైజేషన్ సభ్యులు కార్తీక్, హర్ష, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు



**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని వేముల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకే బాలల పరిరక్షణ విభాగం వీసీపీసీ మీటింగ్ అండ్ స్కూల్ అవేర్నెస్ ప్రోగ్రాం యరుపాటు చేయడం జరిగింది. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వై శివ మాట్లాడుతూ బాలలకు ఎదురయ్యే సమస్యలు, బడి బయట పిల్లలు,బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల చట్టాలపై అవగాహన కల్పించి, బలలపై ఎలాంటి వేదింపులు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత గ్రామ కమిటీ సభ్యులకు ఉంటుందని చెప్పడం జరిగింది. ఆపదలో ఉన్న బాల బాలికలు బాలల నేస్తం అయినటువంటి టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చేయాలని సూచించడం జరిగింది. గ్రామంలో ఎవరైనా అనాధ పిల్లలు ఉంటే కూడా మా దృష్టికి తీసుకొని రండి అని చెప్పడం జరిగింది. 0 నుంచి 18 సంవత్సరాలలోపు బాలబాలికల అందరికీ ఎలాంటి సమస్య వచ్చినా1098, 100, టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేయండి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్, సారాగిణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, లక్ష్మీకాంతరెడ్డి స్టూడెంట్స్ పాల్గొనడం జరిగింది.

## విగ్రహ ప్రతిష్ట

**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** వడ్డేపల్లి మున్సిపాలిటీలోని శాంతినగర్లో శుక్రవారం రేణుక ఎల్లమ్మ మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవం కన్నులపండువగా ఎలమ విగ్రహ ప్రతిష్టనీ వహించారు.పుర వీధుల గుండ భజాభజంతులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు పెద్దకురువ సోమన్న పెద్దయ్య పెద్దన్న నంబి హనుమంతు నాయక బలరాముడు పూజారి హనుమంతు ఈదన్న కృష్ణ నాగరాజు మల్లికార్జున్ రామాంజనేయులు గూడూరు జగన్ నాగుల టైలర్ వెంకటేష్ అధిక సంఖ్యలో భక్తుడు పాల్గొన్నారు.

# కలెక్టర్ సార్ మా డబ్బులు ఇప్పించండి

- గొర్రెల పంపిణీ స్కీం కొరకు కలెక్టర్ అకౌంట్లో వేసిన డబ్బులు
- గత పది నెలల నుండి లబోదిబోమంటున్న లబ్ధిదారులు
- దాదాపు 60 మంది లబ్ధిదారుల డబ్బులు ఇరుక్కుపోయిన కలెక్టర్ అకౌంట్లో
- ఒక్కొక్కరి నుండి 43,500 దాకా అకౌంట్లో వేసిన లబ్ధిదారులు

**అల్లంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజలకు గొర్రెల పంపిణీ స్కీమును ప్రవేశపెట్టింది ఆ స్కీం కింద వేలాదిమంది గొల్ల కురుమలు డిడిల రూపంలో ప్రభుత్వానికి చెల్లించి గొర్రెల స్కీం పథకం వస్తుందని ఆశతో లక్షలాది రూపాయలను ప్రభుత్వానికి చెల్లించారు. కానీ గొర్రెల స్రీకన్ పథకం అప్పటి ప్రభుత్వం కొంతమందికి మాత్రమే గొర్రెలను పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారు మిగతా గొల్ల కురుమలు ప్రభుత్వానికి డిడి రూపకంగా మరియు కలెక్టర్ అకౌంట్లో నగదు ఆయా బ్యాంకుల నుంచి వేసిన వారికి ఇప్పటికీ గొర్రెల స్కీమ్ పథకం రాకపోవడంతో వారు ఆయా జిల్లాల కలెక్టర్ అకౌంట్లో వేసిన నగదు డబ్బులను కలెక్టర్ అకౌంట్లోనే ఇరుక్కుపోవడంతో డబ్బులు వేసిన లబ్ధిదారులు లబోదిబోమంటూ మా డబ్బులు మాకు ఇప్పించండి మహా ప్రభువు అంటూ వెటర్నరీ అధికారులను జిల్లా కలెక్టర్ ను కోరినప్పటికీ నేటికీ వారికి అందాల్సిన నగదును ఇప్పటివరకు అందకపోవడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో అయోమయంలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లాలో అల్లంపూర్ నియోజకవర్గం లోని అల్లంపూర్ మండలంలో అల్లంపూర్ మున్సిపాలిటీ మండల పరిధిలోని భీమవరం గ్రామంలో దాదాపు 60 మంది లబ్ధిదారులు గత పది నెలల క్రితం గొర్రెల స్కీమ్ పథకం కొరకు ఒక లబ్ధిదారులు రూ .43500 సంబంధిత జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ అకౌంట్లో వారి వారి లబ్ధిదారుల అకౌంట్లో ఉన్న డబ్బులను ఆయా బ్యాంకుల నుండి కలెక్టర్ అకౌంట్లో వేశారు. గత కలెక్టర్ గా విధులు నిర్వహించిన వల్లూరు క్రాంతి జోగులాంబ జిల్లా కలెక్టర్ గా ఉన్నప్పుడు రెండు గ్రామాలకు చెందిన లబ్ధిదారులు కలెక్టర్ అకౌంట్లో వేయడం జరిగింది. లబ్ధిదారులు మాకు ప్రభుత్వం నుండి గొర్రెల స్కీం పథకం మంజూరు అవుతుందని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న అసలుకే మోక్షం లేకపోవడంతో వేసిన డబ్బులు కూడా పోతాయని బాధతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. అల్లంపూర్ మున్సిపాలిటీలోని దాదాపు 43 మంది లబ్ధిదారులు భీమవరం గ్రామంలోని 26 మంది లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ అకౌంట్లో గొర్రెల స్కీమ్ కొరకు రూ 43500 వేయడం జరిగింది. అనేకసార్లు జిల్లా కలెక్టర్ కు సంబంధించిన వెటర్నరీ అధికారులకు తమ గోడును విన్నవించుకున్న వీరు చెల్లించిన అమౌంటు రాకపోవడంతో మాకు న్యాయం చేయాలని మా డబ్బులు మాకు ఇప్పించాలని వారు ప్రస్తుత జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో నగదు రూపంలో జిల్లా కలెక్టర్ అకౌంట్లో వేసిన లబ్ధిదారుల సంఖ్య ఇంకా ఎక్కువ ఉండవచ్చని సమాచారం. ఇకనైనా ప్రస్తుత జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు చెల్లించాల్సిన నగదును వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు. అప్పులు తెచ్చి వడ్డీలు కట్టలేక పోతున్నామని ఎవరికి ఎన్నిసార్లు వినతి పత్రం లేచిన మాకు న్యాయం జరగడం లేదని వారు వాపోతున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రస్తుత కలెక్టర్ బి ఎం సంతోష్ వెంటనే చర్యలు తీసుకొని నగదు రూపంలో కలెక్టర్ అకౌంట్లో వేసిన డబ్బులను సంబంధిత లబ్ధిదారులకు వారి వారి అకౌంట్లో వేసే విధంగా న్యాయం చేయాలని లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. శుక్రవారం రోజు అల్లంపూర్ లోని వెటర్నరీ కార్యాలయంలో లబ్ధిదారులు వెటర్నరీ డాక్టర్ను కలిసి తమ గోడును విన్నవించుకున్నారు.

**లబ్ధిదారులు వారి డబ్బుల కొరకుదరఖాస్తుచేసుకోండి...** మండలంపరిది, లోని అల్లంపూరు భీమవరం గ్రామంలో దాదాపు 60మంది దాకా లబ్ధిదా రులు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ అకౌంట్లో 43,500 వేశారు. ఈ లబ్ధిదారులకు గొర్రెల స్కీమ్ రాకపోవడంతో వారి డబ్బుల కొరకు ప్రతి ఒక్క రు క్యాతూర్ వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్కు దరఖాస్తు చేసుకుంటే అట్టి దరఖా స్తులను వెటర్నరీ జాయింట్ డైరెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తాను.

**- డాక్టర్ శిరీష వెటర్నరీ**



**మా డబ్బులు ఇప్పించండి...** గత పది నెలల క్రితం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ అకౌంట్లో ఎస్బిఐ బ్యాంకు నుండి రూ .43,500 గొర్రెల స్కీమ్ కొరకు వేశాను. గొర్రెల స్కీం పథకం మాకు రాలేదు మా డబ్బులు మాకు జిల్లా కలెక్టర్ ఇవ్వాలని కోరుతున్నాను.

**- లబ్ధిదారుడు వెంకటరమణ**

## అధికారుల సమన్వయంతో ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### - ఇంచార్జ్ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సి. మద్దిలేటి





**వనపర్తి విద్యావిభాగం, మేజర్‌న్యూస్:** ఈనెల 28 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఇంచార్జ్ ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సి. మద్దిలేటి సూచించారు. శుక్రవారం బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సంబంధించి ఆయన మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు 5453, ఒకేషనల్ విద్యార్థులు 1123 మొత్తం - 6576 , ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 4882. ఒకేషనల్ విద్యార్థులు 999 మొత్తం 5881. ప్రథమ, ద్వితీయ సంవత్సరం మొత్తం విద్యార్థులు 12457 మంది. జిల్లా లో 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో గవర్నమెంట్ సెంటర్స్ 12, ప్రైవేట్ సెంటర్స్ 13 ఉన్నాయని, చీఫ్ సూపరింటెండెంట్లు -25, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 25, కస్టోడియన్స్ 5, అడిషనల్ సూపరింటెండెంట్లు 13, ఫ్లయింగ్ స్క్వాడ్ - 01, సిట్టింగ్ స్క్వాడ్స్ 02 ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి 8 గంటల లోపే చేరుకోవాలని సూచించారు. 9: 00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్ష కేంద్రం లోకి అనుమతించబడదు అని పేర్కొన్నారు. అలాగే పరీక్షలు సజావుగా జరిగేటట్లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిళ్లు, ఆందోళనలు ఉన్నట్లయితే మానసిక వైద్యుల సలహాలు సూచనలు తప్పక పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్స్ ప్రకాశం శెట్టి , శ్రీనివాసులు పలువురు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు




**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా పట్టణ పరిధిలో అక్షర ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్‌గా కే ప్రకాష్ హెడ్మాస్టర్‌గా బి భార్గవ్, పీఈటీలుగా కే శివ బిచందు ఎంతరుణ్ డిఇఓగా జశ్వంత్ ఎంఈవోగా సందీప్ కుమార్ ను మరియు వివిధ పోస్టులలో హెూదాల్లో క్రమశిక్షణతో చాలా హుందాగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మహేందర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవ చేయాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇష్టంతో కష్టమైనా సరే భవిష్యత్తులో వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి ఉన్నత పేరు తీసుకురావాలని అని అన్నారు. బాల్య దశ నుండి విద్యార్థుల్లో సుజనాత్మకతను నైపుణ్యాలను వెలికి తీయాలని ఆలోచనతో పాఠశాల స్థాయిలోనే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకత్వ లక్షణాలను అభివృద్ధికి క్రమశిక్షణ ను పెంపొందించేందుకు స్వయం పరిపాలన దినోత్సవం దోహదపడుతుందని ప్రిన్సిపాల్ మహేందర్ పేర్కొన్నారు. నన్ను కొంచెం వెంకటేష్ ప్రతాప్ మాధవి పీటలు నరేష్ శ్యామ్ శివరాజ్ మరియు పాఠశాల బృందం తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే లాస్యనందిత మృతికి శ్రద్ధాంజలి



**వెల్దండ :** ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల వెల్దండ మండల కేంద్రంలో టి ఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో శుక్రవారం నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లాస్య నందిత చిత్ర పఠం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ కడారి కృష్ణయ్య, సింగల్ విండో డైరెక్టర్ శేఖర్, మాజీ సర్పంచులు శ్రీను నాయక్, సాజ నాయక్. జంగయ్య, కృష్ణారెడ్డి. బాలరాజ్, రవికుమార్ గౌడ్, నాగయ్య, శ్రీనివాస్, హంజ నాయక్, ఏకుల శీను, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో మరణించారు. సమాచారం అందుకున్న మహబూబ్నగర్ జెడ్పి వైస్ చైర్మన్ కోడగల్ యాదయ్య, బాదేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొంగలి నాగరాజు మృతురాలి స్వగృహానికి చేరుకొని పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.



**జడ్చర్ల మేజర్న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మరణించిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత చిత్రపటం వద్ద పలువురు టిఆర్ఎస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. జడ్చర్ల అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, కౌన్సిలర్లు రమేష్, లత, ప్రశాంత్ రెడ్డి, మహేష్, మాజీ సర్పంచులు ప్రణిల్ చందర్, రేణుక, దానిష్, కొంగలి నాగరాజు, సుభాన్, వెంకటేష్, శేఖర్, బాలు, శ్రీను పాల్గొన్నారు.

***జాతీయ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..***



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కీర్తిశేషులు సికింద్రాబాద్ మాజీ ఎమ్మెల్యే కూతురు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత దళిత మాల బిడ్డ శుక్రవారం తెల్లవారుజామున పటాన్ చెరువు దగ్గర కారు యాక్సిడెంట్ లో మృతి చెందడం జరిగింది జాతీయ మాలల ఐక్యవేదిక నారాయణపేట జిల్లా అధ్యక్షులు గ్యాంగ్ హన్మంతు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాస్య నందిత అతి చిన్న వయసు ఎమ్మెల్యేగా గెలిచిన రెండు నెలలకే మృతి చెందడం చాల భాదకారంమన్నారు అంతేకాకుండా మాల జాతికి తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబి హనుమంతు జోగు సాబప్ప లక్ష్మప్ప మాణిక్యప్ప ఏర్పుల బాబు మన్నెబింశప్ప టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అశోక్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

**పాలమూరు మేజర్ న్యూస్ :** హైదరాబాద్ ఓఆర్ఆర్ రోడ్డు పై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే సాయన్న కూతురు ప్రస్తుత ఎమ్మెల్యే లాస్య నందితకు జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కంచిమి గోపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నందిత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిన్న వయసులో ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం చాలా బాధాకరమని, సమాజానికి తీరని లోటు అని తెలిపారు. కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కంచిమీ లక్ష్మణ్, పాలమూరు జిల్లా అధ్యక్షుడు గుడ్ల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పట్నం బంగారు, యువత అధ్యక్షులు యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి నీరేటి నరసింహులు పాల్గొన్నారు.

# స్వర్గీయ వేపూరు చిన్నారెడ్డి విగ్రహ ఆవిష్కరణ



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రెడ్డి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన స్వర్గీయ వేపూరు చిన్నారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు జితేందర్ రెడ్డి, సిని నిర్మాత బసిరెడ్డి, సీనియర్ నాయకులు మల్లు నర్సింహా రెడ్డి, దేవేందర్ రెడ్డి, రెడ్డి సేవ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



## - బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కొండమోని సత్యం ముదిరాజ్

**లింగాల మేజర్ న్యూస్:** కుల వృత్తుల వారి జీవితాలలో వెలుగు నింపడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగపరచుకోవాలని బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కొండమోని సత్యం ముదిరాజ్ సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వంశపారంపర్యంగా కులవృత్తులను నమ్ముకొని జీవనం సాగిస్తున్న చేతివృత్తుల వారందరినీ కళా నైపుణ్యం కాలానుగుణంగా వారి ఉత్పత్తులు వాటి ప్రత్యేకతలు ప్రపంచవ్యాప్తంగా విస్తరింపచేయడానికి ఈ పథకం దోహదపడుతుందన్నారు. అర్హులైన వారు ఈ పథకాన్ని సద్వినియోగపరుచుకునే విధంగా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

# పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమిలేదు : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్



**పాలమూరు మేజర్ న్యూస్ :** పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసేందేమిలేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ మార్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డిపై మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్‌మాట్లాడడంసరికాదన్నారు. కాంగ్రెస్ హయాంలో జూరాల బ్యాక్ వాటర్ నీళ్లను లిఫ్ట్ చేసుకోవడానికి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును రూపొందించడం జరిగిందన్నారు. ధనార్జన కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు డిజైన్ మార్చిందని ఆరోపించారు. ఇప్పటివరకు సాగునీటి నోచుకొని ప్రాంతానికి నీళ్లు తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో సమస్యలు ఉంటే చెప్పండి నేను పరిష్కరిస్తానని మాజీ మంత్రి అంటున్నారని, మీరే సమస్యగా మారినందున ప్రజలు పార్టీలకతీతంగా ఓటు ద్వారా ఓడగట్టారని అన్నారు. ఎమ్మెల్యే యెన్నం నాయకత్వంలో మహబూబ్నగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ మాట్లాడుతూ పదేళ్లు అందరూ కష్టపడ్డామని ఎలాంటి సమస్య వచ్చినా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, నాయకుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకుందామని కోరారు. దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో రాజకీయ ప్రమేయం లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఇటీవలే మన్యంకొండ దేవస్థానం కమిటీని వేయడం జరిగిందన్నారు. ఆస్పత్రి కమిటీని కూడా అన్ని వర్గాల వారితో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు లక్ష్మణయాదవ్, జిల్లా మైనార్టీసెల్ అధ్యక్షుడు ఫయాజ్, ఫక్రుద్దీన్, రాజు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాలను జయప్రదం చేయండి

## - టీఎస్‌యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డి రమేష్



**అల్లంపూర్ మేజర్ న్యూస్ :** ఈనెల 25వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లాలోని టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని టీఎస్ యుటిఎఫ్ జోగులాంబ గద్వాల జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ పిలుపునిచ్చారు . ఈరోజు అలంపూర్ మండల కేంద్రంలో %ఖుఖుఖీ% కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డి.రమేష్ గారు మాట్లాడుతూ 25వ తేదీన జరిగే టీఎస్ యుటిఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని ,ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు వాయిస్ ఆఫ్ తెలంగాణ మాసపత్రిక సంపాదకులు పి.మాణిక్ రెడ్డి అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శి %జు%.గాలయ్య గారు హాజరవుతున్నారు. కావున కార్యకర్తలందరూ ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కాగలరని, అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మండల అధ్యక్షుడు సి. రాముడు, ప్రధాన కార్యదర్శి జి. బయ్యన్న, సీనియర్ నాయకులు, వి.నాగరాజు , మాబు సాబ్, కే.సు జ్ఞానం, స్వరాజ్ బాబు, నాగశేషన్న, కే.రాజ్ కుమార్, వెంకట మధుసూదన్, ఎల్లాకృష్ణ మొదలగు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

# పాఠశాల సమయానికి బస్సులు నడపాలి - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు పాఠశాల సమయానికి బస్సులు నడపాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ వేణుగోపాల్ కు పలుమార్లు వినతి పత్రం అందజేసిన స్పందించడం లేదని వనపర్తి పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్ డిపో ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, దీంతో ఆర్టీసీ బస్సులు ప్రయాణికులతో రద్దీగా ఉండడంతో, పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు చాలా ఇబ్బందిగా మారిందన్నారు. విద్యార్థులు ఉన్న ప్రతి స్టాప్ దగ్గర బస్సును ఆపాలని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ నెల 28 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయని సకాలంలో బస్సులు రాకుంటే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఆయన గుర్తు చేశారు. పాఠశాల వేళలో ఉదయం, సాయంత్రం విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడపాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు సరైన సమయానికి సరైన స్టాప్ ల దగ్గర వారికీ బస్సులు ఆపాలని, అదేవిధంగా బస్సులు సరైన సమయానికి అనుకూలంగా నడపాలని అన్నారు. అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేల్ కన్వీనర్ కేదార్నాథ్, కార్తీక్,నవీన్, శివ, సాయి,మనోజ్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలి

## - నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ రక్షిత కె మూర్తి

**వనపర్తి క్రైమ్ , మేజర్ న్యూస్ :** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని ఎస్ఐలు ,సిఐలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రక్షితకె.మూర్తి మాట్లాడుతూ.... ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆమె సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు భరోసా కల్పించి, పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆమె సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని అమ్మే వ్యక్తులతో పాటు గంజాయికి అలవాటుపడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరితగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరగాళ్లు అమాయకుల వద్ద నుండి డబ్బులు దోచుకోవడానికి కొత్త పుంతలు తొక్కుతున్నారని,సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి (బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలను అరికట్టటానికి ఏర్పాటు చేసిన షీ టీమ్స్ ఆవశ్యకతను గురించి వివరిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ , డిఎస్పీ వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ , జిల్లాలోని సిఐలు,ఎస్సైలు ,జిల్లా క్రైమ్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో ప్రేరణ తరగతులు



**దేవరకద్ర మేజర్‌న్యూస్ :** దేవరకద్ర మండలంలోని గోపన్ పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రేరణ తరగతులు శుక్రవారం నాడు నిర్వహించారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు నిర్వహించిన ప్రేరణ తరగతులు, విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు ఒక గంట ఆటలపై దృష్టి నింపాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హక్ తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని అదేవిధంగా సబ్జెక్టులో మౌలిక అంశాలు, కాన్సెప్ట్ అర్థం చేసుకొని, ఉపాధ్యాయులు చెప్పిన విధంగా అర్థం చేసుకుంటే మంచి మార్కులు సాధించవచ్చు అని, అబ్దుల్ హక్ తెలిపారు.

## ఘనంగా ఎంపీడీవో జయరామ్‌కు సన్మానం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కోయిలకొండ మండలంలో ఎంపీడీవో జయరామ్ విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ శశికళ మాట్లాడుతూ, మండలంలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండి ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని ఆమె తెలిపారు. జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ పారుపల్లి కృష్ణయ్య, తాహ శీ ల్దార్ భరత్ గౌడ్, ఎం పి ఓ మమ్మద్ హైమద్, మండల సూపరిడెంట్ హరీష్ రెడ్డి, ఎంపీటీసీలు రోజా జగన్ గౌడ్, ఆంజనేయులు, మాజీ సర్పంచులు విజయ శ్రీ సురేష్, భత్తు ల మొగులయ్య, కర్ణాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, లక్ష్మణ్ నాయక్ ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సై, డిప్యూటీ తాసిల్దార్‌కి ఘనంగా సన్మానం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం డిప్యూటీ తాసిల్దార్ శివరాజ్ బీమా ప్రాజెక్ట్ మహబూబ్‌నగర్ డిప్యూటీ తాసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శివరాజ్‌ని మరియు మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు చేపట్టినటువంటి సీనయ్యని జీకే ఆర్ ఫౌండేషన చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనివారు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర గొల్ల ఆంజనేయులు సుధాకర్ కావలి కృష్ణయ్య ఒన్నడి రాజు అంజి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఏదుల ఎంపిటిసి నరేందర్‌ను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏదుల ఎంపీటీసీని గోపాలపేట జెడ్పిటిసి భర్త కోటేశ్వర్ రెడ్డి వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి వాకిట శ్రీధర్ పరామర్శించారు అనంతరం కోటీశ్వర్ రెడ్డి 10000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు వీరి వెంట నాగరాజు తదితరులున్నారు.

## యువకుడి పై దాడి కేసు నమోదు

**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా యువకుడి పై దాడి ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన శుక్రవారం రోజు ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది ఎస్సై వెంకటేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి కర్నూల్ పట్టణానికి చెందిన ఇమ్రాన్ దిలీప్ అశోక్లు గురువారం రాత్రి మద్యం సేవించి మద్యం మత్తులో ఎర్రవల్లి చౌరస్తా వైన్ షాప్ దగ్గర ఒక యువకుడి పై దాడి చేశారు అనంతరం ఎర్రవల్లి చర్చి మార్గంలో వెళ్లే రోడ్డుపై ద్విచక్ర వాహనం అడ్డుపెట్టి వచ్చి పోయే వారికి తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారు ఆ సమయంలో ఎరవల్లి గ్రామానికి చెందిన యువకుడు అశోక్ ఎందుకిలా ప్రవర్తిస్తున్నారని ప్రశ్నించగా ముగ్గురు కలిసి ఎర్రవల్లి గ్రామానికి చెందిన యువకుడు అశోక్ పై దాడి చేయడం జరిగింది బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముగ్గురిని రిమాండ్ కు తరలించి నట్లు ఎస్ఐ తెలిపారు.

## వృద్ధులకు ఇంటి వద్దకే వైద్య సేవలు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీపురం గ్రామంలో వృద్దులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సంచార వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూల్ సెక్రెటరీ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వృద్ధులకు ఇంటివద్దనే సేవలందించేందుకు ఈ రెడ్ క్రాస్ సంచార వైద్య సేవలు అందించడం జరుగుతుదని, శ్రీపురం గ్రామంలో వైద్య శిభిరం నిర్వహించి 86 మంది దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు బిపి. షుగర్ పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడ మందులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, మేనేజింగ్ కమిటీ సభ్యులు గందం ప్రసాద్, రాజవర్దన్ రెడ్డి, పర్యవేక్షణా అధికారి కేశవులు, వైద్య సిబ్బంది అరుణ ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నరు.

## నూతన ఎంపిడిఓ వివిధ గ్రామాల పర్యటన



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో వెంకటయ్య మండలం లోని వివిధ గ్రామాలలో పర్యటించి నర్సరీలను పరిశీలించి ఉపాధి హామీ కూలీలకు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లకు పలు సూచనలు చేశారు. కొత్తపల్లి పులికల్లు రాజాపురం గ్రామాలను పరిశీలించిన ఎంపీడీవో వెంకటయ్య నర్సరీలోని మొక్కలకు సరైన సమయంలో పూట పూట నీరు పట్టాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని అక్కడ ఉన్నవారికి తెలియజేశారు. ఉపాధి హామీ పథకం కింద చేసే వంద రోజుల్లో పనిలో కూలీలను పెంచాలని ఆ విధంగా ప్రోత్సాహాలు అందించాలని గ్రామాల్లో చైతన్యం తేవాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఎంపీడీవో వెంకటయ్య తో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు అశోక్ గ్రామాల ప్రజలు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు రైతులు మృతి



**చిన్నచింత కుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప ర్ది ప్రా ంగ్ రిజర్వాయర్ కింద కాలువలో విద్యుత్ షాక్ కు గురై ఇద్దరు రైతులు మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది.పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి(57) ,కురువ మల్లప్ప(55) ఇరువురు రైతులు చెరువు కింద వరి పంట సాగు చేస్తున్నారు.వీరికి సంబంధించిన మోటారు పనిచేయకపోవడంతో చెరువు కింద గల కాలువలో తమ మోటార్ ను మరమ్మత్తులు చేస్తుండగా హఠాత్తుగా విద్యుత్ సరఫరా కావడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే ఇరువురు రైతులు మృతి చెందారని పోలీసులు తెలిపారు.మృతి చెందిన వారిని ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పజెప్పినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు కురువ మల్లప్ప కుమారుడు పూజారి రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామంలో ఇద్దరు రైతులు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో తీలేరు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా అయి తమ తోటి విద్యార్థులకు పాఠాలు చక్కగా బోధించారు. మంచిగా బోధించిన విద్యార్థిని ఉపాధ్యాయులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తీలేరు ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం అనురాధ, మరికల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పద్మలత, ఉపాధ్యాయులు చైతన్య, సికిందర్, సీఆర్పీలు అరుణ, శివకుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడిని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి విద్యావిభాగం, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా ఆటో నడుపుతూ జీవనం గడుపుతున్న ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు గంధం రాజును శుక్రవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు రాజుతో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అశ్రద్ద చేయవద్దని, పనిఒత్తిడి ఉన్నా ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యకర్తలకు అండగా ఉంటానని అధైర్యపడోద్దని చెబుతూ ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాగి రామచంద్రయ్య ను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్ బండారు కృష్ణ, గంధం పరంజ్యోతి ,డానియాల్,రామ్ చందర్,మంద రాము తదితరులు ఉన్నారు.

## కోడిపందాల స్థావరాలపై దాడి 9 మంది పై కేసు నమోదు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ఏదుట్ల గ్రామ శివారులో కోడిపందాల స్థావరం పై దాడి చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్నారని సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి దాడి చేయగా 11 బైకులు 10 కోళ్లు 8 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని వారి దగ్గర ఉన్న 4620 రూపాయలను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు ఇకపై ఎవరైనా మండలంలో కోడి పందాలు జూదము ఆడిన చట్టరీత్యా చర్యలు తీసుకొని హెచ్చరించారు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించిన వారిపై తీసుకోబడునని ఎస్ఐ తెలిపారు.

## పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు వితరణ



**అయిజ మేజర్ న్యూస్ :** యపదిన్నె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని , విద్యార్థులకు పెన్నులు, పరీక్ష మెటీరియల్ అందజేసిన మాజీ ఎంపీటీసీ స్వర్గీయ వైవి శారద నాలుగో వర్థంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం ఆమె భర్త వైవి యుగంధర్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షకు అవసరమైన మెటీరియల్ అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ లింగారెడ్డి పకీరన్న బాబు షాజిదా బేగం భాస్కర్ తదితరులు ఉన్నారు.

## శివస్వాములకి అన్నదాన కార్యక్రమం



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం అర్చకులు కౌష్టాచార్యులు అధ్వర్యంలో శివ దీక్ష వహించిన శివ స్వాములకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేకపూజలు చేసారు. కార్యక్రమంలో బోయ మల్లన్న (గురుశివ), దర్శల్లి, ధరూర్ రవి, సీతారాములు,చిన్న కిష్టన్న, బక్రరవి,మెడికల్ రవి,గోపిరెడ్డి, గవ్వల సీతారాములు, ఎరుకలి సవారన్న తదితరులు ఉన్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**నవాబ్‌పేట మేజర్ న్యూస్ :** నవాబ్‌పేట్ నూతన తాసిల్దార్‌గా నాన్య నాయక్ భాధ్యతలు చేపట్టిన సందర్భంగా నవాబ్‌పేట కాంగ్ నవాబ్‌పేట మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు హజహర్ అలీ నీల్య నాయక్ గోపాల్ యాదవ్ మైనోద్దీన్ శ్రీహరి వెంకట్ రాజు శివ రాములు పాల్గొన్నారు.

## పెండింగ్ దరకాస్తులను వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ జి రవి నాయక్



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** ధరణి పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులు త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు. శుక్రవారం వెబెక్స్ సమావేశం ద్వారా అర్.డి.ఓ.లు, తహశీల్దార్ లు,డి.టి.లు., సర్వేయర్లు వివిధ శాఖల అధికారులుతో మండలంల వారీగా ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి, మీసేవ పెండింగ్ దరఖాస్తులు, ఇసుక పెనాల్టీలు, లేఅవుట్‌లు, షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి దరఖాస్తుల పై మండలంల వారీగా సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ధరణి పోర్టల్ లో మండలంల వారీగా పెండింగ్ దరఖాస్తులు సమీక్షించి త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు పరిశీలించి వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ కింద ఆడ బిడ్డల పెండ్లిళ్ళకు స్థానిక శాసన సభ్యుల తో చర్చించి పంపిణీ చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణా చేస్తూ స్వాధీనం చేసుకున్న ఇసుకను గ్రామాల్లో సి.సి.రోడ్లు, ప్రభుత్వ పనులకు వినియోగించుకోవాలని తహశీల్దార్ లను కలెక్టర్ ఆదేశించారు .జడ్చర్ల మండలం లో స్వాధీనం చేసుకున్న 11 టిప్పర్‌లను డంప్ చేసుకుని ప్రభుత్వ పనులకు వినియోగించాలని ఆదేశించారు. ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా ఓటర్ జాబితాలో చేరిక మార్పులు,చేర్పులకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతోవాసవి కన్యకా పరమేశ్వరి వార్షికోత్సవం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో రాయచూర్ రోడ్డులో గల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం రోజు వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వాసవి కన్యక పరమేశ్వరి ఆలయం నిర్మించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మరికల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు చేసి, అభిషేకం నిర్వహించారు. మరికల్ మండల కేంద్రంలో చుట్టుపక్కల గ్రామాలలో ఉన్నటువంటి ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరికల్ పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు కందూరి సత్యనారాయణ, యువజన అధ్యక్షులు ఇల్లూరి రమేష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు వైడి గుప్తా, పాలుట్ల శ్రీనివాసులు, నాగరాజు, పూరి రమేష్, దత్తు, గణేష్, శివ కుమార్, పాండయ్యా, బాలస్వామి, యం.శేషాద్రి శెట్టి, మధు, అప్పంపల్లి వెంకటేష్, పాండు, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## బస్సులో బంగారు ఆభరణం ( నాను) చోరీ

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** బస్సులో ప్రయాణం చేసే మహిళల బ్యాగులో బంగారు ఆభరణం (నాను) పోయింది అని పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.జడ్చర్ల పరిధిలోని కావెరమ్మపేటకు చెందిన చిన్న రాములమ్మ తన కూతురు సువర్ణ తో పాటు తన బందువుల శుభకార్యానికి మండల పరిధిలోని గురుకుంటకు వచ్చి తిరిగి నవాబ్ పేట మండల కేంద్రంలోని బస్టాండ్ లో బస్సు ఎక్కి వెళ్ళిపోతుండగా మార్గ మధ్యలో తన బ్యాగులో ఉన్న బంగారు ఆభరణం (నాను) చూసుకునగా లేకపోవడంతో నవాబ్ పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అభిషేక్ రెడ్డి తెలిపారు.

## 10 విద్యార్థులకు అవగాహన



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చర్ల పటణంలోని మైనార్టీ గురుకుల (బాలుర) పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన నిర్వహించారు. జడ్చర్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది 10వతరగతి విద్యార్థులకులకి పరీక్షల పై మెళకువలు, మానసిక ఒత్తిడి.. ఆందోళన అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పారిజాతం, సైకియాట్రీక్ కౌన్సిలర్ హిమబిందు, హెల్త్ కౌన్సిలర్ విష్ణు, గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

# అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

### - బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఆరు గ్యారెంటీల అబద్దాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ విమర్శించారు. శుక్రవారం మార్చాల మీదుగా కల్వకుర్తికి చేరుకున్న విజయ సంకల్ప యాత్ర కు పెద్ద ఎత్తున, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని స్వాగతం పలికారు, ఈ సందర్భంగా పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లో డీకే అరుణతో పాటు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పైళ్ల శంకర్ మాట్లాడుతూ ఎన్ని శక్తులు అడ్డు వచ్చినా నరేంద్ర మోడీ ప్రధాని కావడం ఖాయమన్నారు, మోడీ పాలలో దేశం సుభిక్షంగా ఉందని, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశం ఎదుగుతుందన్నారు, తెలంగాణ రాష్ట్రంలో అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అవి అమలు కావడానికి రాహుల్ గాంధీ ప్రధాని చేయాలని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు, తెలంగాణ రాష్ట్రంలో 17 సీట్లు గెలుచుకుంటే రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడా అని ప్రశ్నించారు, బిజెపి ఎన్డీఏ సీట్లు 400 రావడం ఖాయమన్నారు, దేశ ప్రజల భవిష్యత్తును ఎంచుకునే ఓటు అని ప్రతి ఒక్కరూ ఆలోచించి బిజెపికి వేయాలని సూచించారు, బిజెపి బీఆర్ఎస్ ఒకటేనని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు, కెసిఆర్ ను గద్దె దించేందుకు అబద్దాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయకపోతే ప్రజల్లో కాంగ్రెస్ పార్టీని ఎండగడతామన్నారు, తెలంగాణ అభివృద్ధి చెందాలంటే పార్లమెంటులో బిజెపి అభ్యర్థులు గెలిపించాలని పిలుపునిచ్చారు, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని అవుతారని జోష్యం చెప్పారు, కల్వకుర్తి ప్రజలు ఓటు వెయ్యరని సీటు అమ్ముకున్న వంశీచంద్ రెడ్డి మహబూబ్నగర్ లో ఎంపీగా పోటీ చేయడం, బిజెపి పై అనవసర ఆరోపణలు చేయడం సరైంది కాదని చురకలంటించారు, కల్వకుర్తిలో డీకే అరుణ సాయంతోనే ఎమ్మెల్యే అయ్యావని గుర్తు చేశారు, అలాంటి వ్యక్తులపై బురద జల్లడం మానుకోవాలని హితవ్ పలికారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు నెలలు కావస్తున్న కె ఎల్ ఐ చివరి ఆయకట్ట వరకు నీళ్ళు అందించేందుకు ఇక్కడ ఎమ్మెల్యే గాని ఈ ప్రాంత ముఖ్యమంత్రిగాని ఏనాడైనా అసెంబ్లీలో మాట్లాడారా అని ప్రశ్నించారు, కాంగ్రెస్ అబద్ధపు మాటలు నమ్మొద్దని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆచారి ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు, నాయకులు శ్రీ వర్ధన్ రెడ్డి, బండల రామచంద్రారెడ్డి, శేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి, కృష్ణ గౌడ్, రామ్ రెడ్డి, కండి హరి ప్రసాద్, అభిలాష్ రెడ్డి, బాబీ దేవ్, మిడ్జిల్ తిరుపతి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు పరీక్షలు నిర్వహించాలి : డీఐఈఓ



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్ :** ఈనెల 28 నుంచి మార్చి 16 వరకు నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలను బోర్డు నిబంధనల మేరకు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్ ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ బాలికల జూ. కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై ఛీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీ.యస్, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లకు పూర్తి స్థాయి శిక్షణ కల్పించారు. డీఐఈఓ మాట్లాడుతూ, జిల్లాలో 33 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం10,976 మంది, రెండవ సంవత్సరం 10,954 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 21,930 మంది పరీక్షలకు హాజరవుతున్నారని ఓ ప్రకటనలో తెలిపారు .పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8:30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. గ్రామాల నుంచి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేసుకోవడానికి వీలుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7:00 గం.లకు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జెరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టిక్కెట్ లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేందుకు తగు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో పరిశుభ్రత, త్రాగు నీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సహాయంతో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్. ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మొబైల్ అప్ ద్వారా గైర్హాజరైన విద్యార్థుల సమాచారం బోర్డు కు పంపించడానికి టి ఎస్ బి ఐ ఈ-ఎం సర్వీస్ అప్ వినియోగం గూర్చి సవివరంగా తెలియజేసారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ ఛీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు, కస్టోడియన్లు తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల విద్యా వికాసంలో ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల పాత్ర కీలకం

### - మండల నోడల్ అధికారి అనిల్ గౌడ్



**మక్తల్, మేజర్ న్యూస్:** దాసర్ దొడ్డి ప్రాథమికోన్నత పాఠశాలను మండల నోడల్ అధి.కారి అనిల్ గౌడ్ ఆకస్మికంగా సందర్శించా రు. తొలి మెట్టు కార్య క్రమం పర్యవే క్షణతో పాటు తరగతి గదిలోని పాఠ్యాంశ బోధన, పాఠశాల గ్రంథాలయం, మధ్యాహ్న భోజనం, విద్యార్థులు, ఉపాధ్యాయ బృంద హాజరు పట్టిక తదితర అంశాలను గమనించారు. రాబోయే ఫార్మేటివ్ అసైన్మెంట్ టెస్ట్-4, మరియు అసైన్మెంట్ టెస్ట్-2కు విద్యార్థులను ఇప్పటినుండే సంసిద్ధం చేయాలి అని, రోజు ఒక గంట గ్రంథాలయ పీరియడ్ ను ఏర్పాటు చేసి మంచి మంచి కథల పుస్తకాలను, జనరల్ నాలెడ్జ్ ఇతరత్రా ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచి చదివించాలని అన్నారు. తెలుగు భాష ఉపాధ్యాయులు ప్రహ్లాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విధుర్ కుమార్, రవీందర్ రెడ్డి, మారుతి, రామ్ కిరణ్, వరుణ్ కుమార్, ఉపాధ్యాయురాలు మహేశ్వరిలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి,
మానవపాడు, మల్దకల్, ఇటిక్యాల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
8008622757